టైమ్స్

T-SAT

E-Magazine from T-SAT NETWORK


జనవరి 2026


Vol. VIII, Issue 08



కలలను కనండి... వాటిని సాకారం చేసుకోండి
















టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK

TSAT.TV
JANUARY 2026
Vol. VIII, Issue 08
http:softnet.telangana.gov.in



## ఇ-మ్యాగజైన్



నిజం కానిది, అస్పష్టమైనది "కల". నిద్రలో వచ్చి పోయే కలలకు పరిమితులనేవే ఉండవు. పైగా నిష్ప్రయోజనమైనవి. వాటిని కార్యరూపంలోకి మలచడం కష్టమే. కానీ, యువతకు లక్ష్య సాధన దిశగా మార్గదర్శనం చేసిన డా.అబ్దుల్ కలాం గారి మాటలు ఇందుకు విరుద్ధం. "కల అంటే నిద్రలో కనిపించేదే కాదు, అది నిన్ను నిద్ర పోనివ్వకుండా చేసేది" అని విభిన్న కోణంలో భాష్యం చెపుతూ "కలలను కనండి... వాటిని సాకారం చేసుకోండి అనంటారు. యువత తలచుకుంటే వాటిని ఆలోచనలుగా వాస్తవ రూపంలోకి మలచవచ్చు. భవిష్యత్ దిక్సూచిలై, చీకటి విశ్వంలో కాంతి పుంజంలా వెలుగులను నింపి దేశ సమగ్రతకు బాటలు వేయగలిగేది యువత మాత్రమే. అన్యాపదేశంగా వచ్చే కలలైనా సరే ఆచరణలో పెడితేనే వాటికి ఒక విలువ. అంకితభావంతో, నిబద్ధతతో, విలువలతో పనిచేస్తే వాస్తవికతతో కూడిన ఫలితాలు సాధించగలరు. వైయక్తిక, సామాజిక, రాజకీయ అంశాలతో సార్వజనీయతకు దోహదం చేసేలా ఆత్మవిశ్వాసంతో స్వప్నాలను నిజం చేయండి. పున్నమి రాత్రులలో కలలు కంటూనే నేలను, నీటిని, గాలిని, వెలుగునీ భాస్వర స్పర్శతో జ్వలింపజేస్తూ, వర్తమానాన్ని రేపటితో గుణిస్తూ, కొత్త కొత్త ఆశలతో, విశ్వాసాలతో సమసమాజాన్ని నిర్మించండి. అందుకు మీ కలే మీకు బలం కావాలి.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- సమగ్ర శిక్ష: పాఠశాల విద్యా శాఖ విద్యాభివృద్ధి కార్యక్రమాలు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ గైడెన్స్ క్లాసులు
- ఎస్సెస్సీ (జిడి) పోటీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు
- ఐబిపిఎస్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగాలు: టి-సాట్ శిక్షణ
- కరెంట్ అఫైర్స్: నవంబర్ 2025 – తెలంగాణ అంశాలు
- దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగాల సమాచారం
- ఆరోగ్యమిత్ర: బ్లడ్ క్యాన్సర్ ను జయించడం ఎలా?
- మనోమిత్ర: మనసును గెలిచే మంత్రం—సానుకూలంగా సంభాషించడం
- రైతుమిత్ర: యాసంగి పంటలలో కలుపు యాజమాన్యం – పద్ధతులు
- చరిత్రలో ఈ రోజు: ఈ వారం తేదీలు చెబుతున్న విశేషాలు
- టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు


### సమగ్ర శిక్ష: పాఠశాల విద్యా శాఖ విద్యాభివృద్ధి కార్యక్రమాలు



తెలంగాణ పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా విద్యా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రసారం అవుతున్న సంగతి తెలిసిందే. సమగ్ర శిక్ష, రాష్ట్ర విద్య పరిశోధన మరియు శిక్షణా సంస్థ, పాఠశాల విద్యా శాఖ, అలాగే తెలంగాణలోని వివిధ సంస్థల ప్రతినిధులు తమ విలువైన అనుభవాలను వ్యక్తం చేస్తూ పిల్లల విద్యా నైపుణ్యాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఈ వారం తొమ్మిదవ తరగతి గణితం, ఆరు మరియు ఎనిమిదవ తరగతి సాంఘికశాస్త్రం లోని పాఠ్యాంశాలను ఏ విధంగా అధ్యయనం చేయాలి, అవగాహన ఎలా చేసుకోవాలో వివరించారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సంవత్సరం మొత్తం జరుపుకునే పది “బ్యాగ్ లెస్ డే” ల ప్రాధాన్యత గురించి విషయ నిపుణులు వివరించారు. అలాగే తోటివారి నుండి వివిధ రకాలుగా గురవుతున్న ఒత్తిడులకు ఏ విధంగా తట్టుకుని నిలబడాలి, సహనంతో ఎలా మెలగాలి, కరుణ మరియు దాతృత్వాలను ఎలా చూపాలి అనే అంశంపై విషయ నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు.

## IBPS

బ్యాంకింగ్ సెక్టార్ లో భాగంగా ఐబిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గ్రామీణ బ్యాంక్ ఉద్యోగ పోటీ పరీక్షలను దృష్టిలో...

Continued on page 06

## SSP

స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ జనరల్ డ్యూటీ పోటీ పరీక్షల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. 2026, ఫిబ్రవరి...

Continued on page 04

## GENREAL STUDIES

స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పోలీస్ కానిస్టేబుల్ (జిడి) పోటీ పరీక్షలకు టి-సాట్ గైడెన్స్...

Continued on Page 02

## CURRENT AFFAIRS

టి-సాట్ నెట్వర్క్ కరెంట్ అఫైర్స్ కార్యక్రమాలలో ప్రాంతీయ అంశాలు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ...

Continued on page 07

## RAITHUMITHRA

తెలంగాణాలో అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు రబీ సీజన్ ఉంటుందని వ్యవసాయ నిపుణులు డా. ఆర్. శ్రీనివాస రావు....

Continued on page 09


SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# చరిత్రలో ఈ రోజు జనవరి 05

- తెలుగు సినిమా దర్శకుడు కె.ఎస్.ఆర్.దాస్ జయంతి – 1936
- మీర్జా ముహమ్మద్ ఇస్మాయిల్ ( మైసూర్ దివాన్ ) మరణం – 1959
- భారత మాజీ క్రికెటర్ మన్సూర్ అలీ ఖాన్ (పటౌడి) జయంతి – 1941
- బరీంద్ర కుమార్ ఘోష్ జన్మదినం (భారత విప్లవకారుడు మరియు పాత్రికేయుడు) - 1880
- మొఘల్ సామ్రాజ్యపు ఐదవ చక్రవర్తి షాజహాన్ జననం – 1592
- పశ్చిమ బెంగాల్ మొదటి మహిళా ముఖ్యమంత్రిణి మమతా బెనర్జీ పుట్టినరోజు – 1955
- బాలీవుడ్ నటి దీపికా పదుకొనే పుట్టినరోజు – 1986
- పరమహంస యోగానంద (భారతీయ సన్యాసి, యోగి మరియు గురు) పుట్టినరోజు - 1893

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ గైడెన్స్ క్లాసులు




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆయా పోటీ పరీక్షలకు తగిన సిలబస్ ఆధారంగా పబ్లికేషన్స్ ప్రచురించిన పుస్తకాలను, మాధ్యమాలు ప్రసారం చేసే కార్యక్రమాలను అధ్యయనం చేస్తారనే సంగతి తెలిసిందే. అన్నీ ఒకేచోట లభ్యమవడం దాదాపు కష్టమే. అయితే, వీటన్నింటికి చెక్ పెట్టి అన్ని పోటీ పరీక్షలకు తగిన కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేయటంలో ముందుంది టి-సాట్ నెట్వర్క్ ఛానల్. నిపుణుల ఆధ్వర్యంలో ప్రసారం చేస్తున్న ఈ కార్యక్రమాలకు విశేష స్పందన లభించడం మరీ విశేషం. గత వారం ప్రసారం అయిన జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ గైడెన్స్ క్లాసులలో భాగంగా భారత రాజ్యాంగం, ప్రాచీన భారతదేశ చరిత్ర, తెలంగాణ భౌగోళిక శాస్త్రం, భారతీయ ఆర్థిక శాస్త్రం పాఠ్యాంశాలను సోదాహరణంగా నిపుణులు బోధించారు.

"నీటిని, అలలను కేవలం చూస్తూ ఉండిపోతే, నువ్వు సముద్రాన్ని ఎప్పటికీ దాటలేవు" - రవీంద్రనాథ్ ఠాగూర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS


| |
|---|
| Indian History (Ancient)- Post Mauryan Era (Part-2)(మౌర్యుల అనంతర యుగం) \| General Studies for All CE |
| Indian Polity & Constitution - Composition of Parliament & President \| GS for All CE \| T-SAT |
| Telangana Geography - ఉనికి మరియు క్షేత్రీయ అమరిక (పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Indian Economy - Central Government Policy (Part-1) \| General studies for all competitive exams |
| Indian Polity & Constitution - President and Vice President (Part-2) \| GS for All \| T-SAT |
| Indian History - పుష్యభూతి వంశం (Pushyabhuti Dynasty) \| General Studies For All Competitive Exams |
| Indian Economy - Central Government Policy (Part-2) \| General Studies for All Competitive Exams |
| Telangana Geography - నైసర్గిక స్వరూపములు (పార్ట్-1) \| General Studies for All CE \| T-SAT |
| Indian Polity & Constitution - Devices used in Parliament \|\| GS for All Competitive Exams \|\| T-SAT |
| Telangana Geography - నైసర్గిక స్వరూపములు (పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Indian Economy - Central Government Policy (Part – 3) \| General Studies for All Competitive Exams |
| Indian History (Ancient) - Gupta Empire (Part-1) (గుప్త సామ్రాజ్యం) \| General Studies for All CE |
| Indian Polity & Constitution - Legislative Procedure \|\| GS for All Competitive Exams \|\| T-SAT |
| Indian History (Ancient) - Gupta Empire (Part-2) (గుప్త సామ్రాజ్యం) \| General Studies for All CE |
| Telangana Geography - తెలంగాణ నదులు (పార్ట్-1) \| General Studies for All CE \| T-SAT |
| Indian Economy - Central Government Policy (Part-04) \| General Studies for All Competitive Exams |
| Telangana Geography - తెలంగాణ నదులు (పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Indian Polity & Constitution - State Legislature \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History - Badami Chalukyas - Pallavas (Part-1) \| General Studies For All Competitive Exams |
| Telangana Economy - Prasthutha Arthika Sthiti (Part-1) \| General Studies for All Competitive Exams |
| Telangana Economy - Prasthutha Arthika Sthiti (Part-2) \| General Studies for All Competitive Exams |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## IBPS

| |
|---|
| Governance (Public Administration) - రాజ్యాంగతా పరిపాలన (పార్ట్-1) \| GS for all CE \| T-SAT |
| Indian History - Badami Chalukyas - Pallavas (Part-2) \| General Studies For All Competitive Exams |
| Telangana Geography - తెలంగాణ శీతోష్ణస్థితి \| General Studies for All CE \| T-SAT |
| Governance (Public Administration) - రాజ్యాంగతా పరిపాలన (పార్ట్-2) \| GS for all CE \| T-SAT |
| Indian History (Medieval) - Rashtrakootulu \| General Studies For All Competitive Exams \| T-SAT |
| Telangana Geography - తెలంగాణ మృత్తికలు \| General Studies for All CE \| T-SAT |
| Telangana Economy - Prasthutha Arthika Sthiti (Part-3) \| General Studies for All Competitive Exams |

ఎస్సెస్సీ (జిడి) పోటీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు




స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ జనరల్ డ్యూటీ పోటీ పరీక్షల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. 2026, ఫిబ్రవరి నెల 23న నిర్వహించబడుతున్న పోటీ పరీక్షల నేపథ్యంలో టి-సాట్ ఈ నెల నాల్గవ తేదీ నుండి పరీక్ష జరిగే ముందు రోజు వరకు సిలబస్ ఆధారంగా అవగాహన క్లాసులను ప్రసారం చేస్తుంది. ఈ నేపథ్యంలో నాల్గవ తేదీ నుంచి పదవ తేదీ వరకు ప్రసారం అయిన అవగాహన క్లాసులను పరిశీలిద్దాం. జనరల్ ఇంగ్లీష్ సబ్జెక్టులో వెర్బ్, టెన్సెస్, కండీషనల్ సెంటెన్సెస్, క్వశ్చన్ ట్యాగ్స్ మొదలైన పాఠాలను గత పోటీ పరీక్షలలో అడిగిన ప్రశ్నలను ఉదహరిస్తూ నిపుణులు సమగ్రంగా బోధించడం జరిగింది. కరంట్ అఫైర్స్ లో అంతర్జాతీయ దేశాలతో భారతదేశ సంబంధాలు గురించి వివరించడం జరిగింది. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో క్యూబ్, క్యూబాయిడ్, డిస్కౌంట్స్, జ్యామెట్రీ మొదలైన అంశాలను బోధించగా జనరల్ ఇంటలిజెన్స్ లో భాగంగా సిమాంటిక్ సిరీస్, నంబర్ క్లాసిఫికేషన్ మొదలైన అంశాలను బోధించారు

## STAFF SELECTION COMMISSION

| |
|---|
| SSC GD \|\| General English - Introduction \|\| T-SAT |
| SSC GD \|\| International Relations : India & Neighboring Countries (India - China) (Part-1) \|\| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Cube, Cuboid, Cylinder, Cone, Sphere (Part-1) \|\| T-SAT |
| SSC GD \| Current Affairs - Space Orientation (Part-1) \|\| T-SAT |
| SSC GD \|\| General English - Verb ( Part-1) \|\| T-SAT |
| SSC GD \|\| International Relations : India & Neighboring Countries (India - Pakisthan) \|\| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Cube, Cuboid, Cylinder, Cone, Sphere (Part-2) \|\| T-SAT |
| SSC GD \| Current Affairs - Space Orientation (Part-2) \|\| T-SAT |
| SSC GD \| International Relations : India - Bangladesh Relations \| T-SAT |

"మనిషికి మరణం ఉంటుంది కాని, మంచితనానికి మరణం ఉండదు" - మదర్ థెరిసా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

| |
|---|
| SSC GD \| General Intelligence - Semantic Series - (Part-1) \| T-SAT |
| SSC GD \| General English - Tenses ( Part-1) \| T-SAT |
| SSC GD \| International Relations : India - Afghanisthan, India - Srilanka Relations \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Cube, Cuboid, Cylinder, Cone, Sphere (Part-4) \| T-SAT |
| SSC GD \| General Intelligence - Semantic Series - (Part-2) \| T-SAT |
| SSC GD \| General English - Tenses ( Part-2) \| T-SAT |
| SSC GD \| International Relations : India - Maldives Relations \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Discounts (Part-1) \| T-SAT |
| SSC GD \| General Intelligence - Semantic Series - (Part-3) \| T-SAT |
| SSC GD \| General English - Conditional Sentences \| T-SAT |
| SSC GD \| International Relations : India - Nepal, India-Bhutan \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Discounts (Part-2) \| T-SAT |
| SSC GD \| General Intelligence - Number Classification \| T-SAT |
| SSC GD \| General English - Question Tags (Part-1) \| T-SAT |
| SSC GD \| International Relations : India - Asian Nations (India - Mangolia) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude : Geometry - Congruence & Similarity Of Triangles (Part-1) \| T-SAT |
| SSC GD \| General Intelligence - Figural Symbolic Classification \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు జనవరి 06

- గ్రెగర్ మెండెల్ (శాస్త్రవేత్త) మరణ వార్షికోత్సవం – 1884
- పి. కె. సేథి మరణం (ప్రపంచ ప్రఖ్యాత జైపూర్ అడుగు ఆవిష్కర్త) – 2008
- ప్రసిద్ధ సంగీత దర్శకుడు, గాయకుడు ఎ.ఆర్.రెహమాన్ పుట్టినరోజు – 1967
- ప్రసిద్ధ వాగ్గేయకారుడు త్యాగయ్య మరణం – 1847
- అంధులకు లిపిని (బ్రెయిలీ లిపి) రూపొందించిన లూయీ బ్రెయిలీ మరణం – 1852
- మదర్ తెరెసా భారత దేశంలోని కలకత్తా నగరం వచ్చి పేదలకు, రోగులకు సేవ చేసే కార్యక్రమం మొదలుపెట్టారు – 1929

"లక్ష్యాన్ని సాధించలేని జ్ఞానం నిరుపయోగమైనది" - జవహర్ లాల్ నెహ్రూ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఐబిపిఎస్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగాలు: టి-సాట్ శిక్షణ



బ్యాంకింగ్ సెక్టార్ లో భాగంగా ఐబిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గ్రామీణ బ్యాంక్ ఉద్యోగ పోటీ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని శిక్షణా తరగతులను టి-సాట్ రూపొందించి ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. ఆఫీసర్స్ అండ్ క్లెరికల్ ఉద్యోగాల కోసం జరుగుతున్న కార్యక్రమాలు ప్రతీ రోజు నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారమవుతున్నాయి. ఈ నేపథ్యంలో గతవారం కార్యక్రమాలను పరిశీలిద్దాం. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో భాగంగా కోఆర్డినేట్ జ్యామెట్రీ, క్షేత్రమితి, రేషియో అండ్ ప్రొపోర్షన్, రేఖా గణితం మొదలైన పాఠాలను కూలంకషంగా నిపుణులు బోధించారు. రీజనింగ్ కు సంబంధించి క్లాక్స్, అనాలసిస్ అండ్ జడ్జ్మెంట్, పజిల్స్ అండ్ సీటింగ్ అరేంజ్మెంట్, పెర్ముటేషన్స్ అండ్ కాంబినేషన్స్, ఏరియాస్ అండ్ పెరిమీటర్స్ మొదలైన పాఠ్యాంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

| IBPS |
| --- |
| IBPS Crash Course - Quantitative Aptitude - Simple Interest & Compound Interest (Part-2) \| T-SAT |
| IBPS Crash Course-Reasoning Aptitude-Statements &Conclusion, Assumption, Arguments, Course of Action |
| IBPS Crash Course - Quantitative Aptitude - Permutations & Combinations \| T-SAT |
| IBPS Crash Course - Reasoning Aptitude - Clocks (గడియారలు) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Co Ordinate Geometry \| T-SAT |
| IBPS Crash Course - Reasoning Aptitude - Syllogism \| T-SAT |
| IBPS - RRB - Reasoning - Previous Year Questions : Coded Inequality \| T-SAT |
| IBPS - RRB - Reasoning - Previous Year Questions : Alpha Numeric Sequence Test \| T-SAT |
| IBPS - RRB - Reasoning - Previous Year Questions : Syllogism \| T-SAT |
| IBPS - RRB - Reasoning - Previous Year Questions : Sitting Arrangement \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Ratio and Proportion (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - General English - Verb (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Pure Maths - Permutations & Combinations (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Ratio and Proportion (Part-3) \| T-SAT |
| IBPS Crash Course - General English - Verb (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Pure Maths - Permutations & Combinations (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Probability (సంభావ్యత) \| T-SAT |
| IBPS Crash Course - General English - Tenses - (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Pure Maths - Permutations & Combinations (Part-3) \| T-SAT |

"విద్య యొక్క లక్ష్యం జ్ఞానం కాదు చర్యకు ప్రతిరూపం - "హెర్బర్ట్ స్పెన్సర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు జనవరి 07

- నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ (నాల్కో) విలీనం చేయబడింది – 1981
- భారత జాతీయ సైన్స్ అకాడమీని కలకత్తాలో నెలకొల్పారు – 1935
- శాంత సిన్హా పుట్టినరోజు (సామాజిక సేవికురాలు, సంఘ సంస్కర్త. బాల కార్మికులపై ఆమె చేసిన కృషికి రామన్ మెగాసేస్ అవార్డు గ్రహీత) - 1950

### కరెంట్ అఫైర్స్: నవంబర్ 2025 – తెలంగాణ అంశాలు




టిటి-సాట్ నెట్వర్క్ కరెంట్ అఫైర్స్ కార్యక్రమాలలో ప్రాంతీయ అంశాలు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, ఇక్కడ జరిగిన ముఖ్య సంఘటనల్ని సైతం అందిస్తుంది. రాష్ట్రం అనేక రంగాల్లో తనదైన శైలిలో రాణిస్తూ రికార్డులు సృష్టిస్తుంది, అలా ధాన్యం దిగుబడిలో తెలంగాణ రికార్డు ఇందులో తెలుసుకోవచ్చు. అలాగే 27 పురపాలికలు కలిసి పోవడంతో హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద నగరంగా ఆవిర్భవించబోతున్న అంశాలు, భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో అభివృద్ధిని పరుగులు పెట్టించే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, వివిధ సంస్థల ఒప్పందాలు, ఏర్పాట్లు వంటి అంశాలతో పాటు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించిన సమాచారం వీటి ద్వారా తెలుసుకోవచ్చు.

## చరిత్రలో ఈ రోజు జనవరి 08

- ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త, గణితజ్ఞుడు మరియు తత్వవేత్త.గెలీలియో గెలీలి మరణం – 1942
- మోటార్ న్యూరాన్ సంబంధిత వ్యాధితో అంగుళమైనా కదలలేని స్థితిలో ఉన్న ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త, స్టీఫెన్ విలియం హాకింగ్ జననం – 1942
- ఎల్విస్ ప్రెస్లీ (గాయకుడు) పుట్టినరోజు – 1935
- రామ్‌చంద్ర సఖరం రుయికర్ జయంతి (భారత కార్మిక ఉద్యమానికి మార్గదర్శకుడు) – 1895
- ఆశాపూర్ణ దేవి (బెంగాలీ నవలా రచయిత) పుట్టినరోజు – 1909
- 1993 లో న్యూయార్క్‌లోని మాన్హాటన్‌లో జరిగిన ప్రపంచ వాణిజ్య కేంద్రంపై బాంబు దాడులకు సూత్రధారి అయినందుకు ఇస్లామిక్ ఉగ్రవాది రామ్జీ యూసెఫ్‌కు జీవిత ఖైదు విధించబడింది – 1998
- లియోనార్డో డావిన్సీ అద్భుతసృష్టి 'మోనాలిసా' పెయింటింగ్‌ను అమెరికాలో తొలిసారి ప్రదర్శనకు పెట్టారు – 1963
- తెలుగు, తమిళ, హిందీ సినిమాలకు సంగీత దర్శకుడు హేరిస్ జైరాజ్ పుట్టినరోజు - 1975

"జ్ఞాన మార్గంలో నడవడమే జీవిత పరమార్థం - "అబు బకర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# చరిత్రలో ఈ రోజు జనవరి 09

- ప్రవాస భారతీయుల దినోత్సవం
- భారత శాస్త్రవేత్త ల బృందం మొదటిసారి అంటార్కిటికా ను చేరింది – 1982
- హరి ప్రసాద్ నందా (ఆటోమొబైల్ పారిశ్రామికవేత్త) జయంతి – 1917
- నోబెల్ బహుమతి పొందిన ప్రఖ్యాత జీవ శాస్త్రజ్ఞుడు హరగోవింద్ ఖురానా జననం – 1922
- భారతీయ సినిమా దర్శకురాలు, నటి మరియు కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ పుట్టినరోజు - 1965

# దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగాల సమాచారం

## ఉద్యోగాలు :

- శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు
- కర్నూల్ – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్(ఐఐఐటీడీఎం)లో నాన్ ఫ్యాకల్టీ (టెక్నికల్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, స్టాఫ్ నర్స్, జూనియర్ అసిస్టెంట్) పోస్టులు
- నేషనల్ థర్మల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో అసిస్టెంట్ లా ఆఫీసర్ పోస్టులు
- లక్నో - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ లిమిటెడ్ లో నాన్ ఫ్యాకల్టీ పోస్టులు
- నాగపూర్ - మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ లో మేనేజర్, గ్రాడ్యుయేట్ ట్రెయినీ, మేనేజ్ మెంట్ ట్రెయినీ పోస్టులు
- తిరువంతపురం – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు
- హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ లో మెడికల్ ప్రొఫెషనల్, సీనియర్ సబ్జెక్ట్ ఎక్స్ పర్ట్ తదితర పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

- విశాఖపట్నం – ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ లో ఫ్యాకల్టీ/ట్రెయినర్, సీఎన్ సీ టర్నింగ్ ప్రోగ్రామర్ తదితర పోస్టులు
- ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డులో అసిస్టెంట్ ప్రొఫెసర్(క్లినికల్, నాన్-క్లినికల్, సూపర్ స్పెషాలిటీ) పోస్టులు
- నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ లో నాన్-టీచింగ్(లోయర్ డివిజన్ క్లర్క్, స్టోర్ కీపర్ గ్రేడ్-1, ప్రొడక్షన్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, టెక్నీషియన్ గ్రేడ్-1
- చండీగడ్ - పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో గ్రూప్- ఎ, బి, సి పోస్టులు
- ఉత్తరాఖండ్ - భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో ట్రైనీ ఇంజినీర్, ట్రైనీ ఆఫీసర్ పోస్టులు
- తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ కార్పోరేషన్(టీజీఎస్ఆర్ టీసీ)లో ట్రాఫిక్ సూపర్ వైజర్, మెకానికల్ సూపర్ వైజర్ పోస్టులు
- ఘజియాబాద్ - భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో ట్రైనీ ఇంజినీర్, ట్రైనీ ఆఫీసర్ పోస్టులు
- హైదరాబాద్ - ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టులు
- రాజ్ కోట్ - ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో సీనియర్ రెసిడెంట్ పోస్టులు
- హైదరాబాద్ - ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో గ్రాడ్యుయేట్ అప్రెంటిస్, డిప్లొమా అప్రెంటిస్ పోస్టులు
- భువనేశ్వర్ – నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ లో గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైనీ పోస్టులు
- గోవా షిప్ యార్డ్ లిమిటెడ్ లో అసిస్టెంట్ సూపరింటెండెంట్, వెల్డర్, టెక్నికల్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- హిందుస్థాన్ ఉర్వరక్ అండ్ రసాయన్ లిమిటెడ్ లో వైస్ ప్రెసిడెంట్, అసిస్టెంట్ మేనేజర్, ఆఫీసర్ తదితర పోస్టులు
- టెలికమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ లో ప్రాజెక్ట్ మేనేజర్, ఆపరేషన్ లీడ్, పోర్టల్ అడ్మినిస్ట్రేటర్ తదితర పోస్టులు
- చెన్నై – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రాజెక్ట్ ఆఫీసర్ పోస్టులు
- ఉద్యోగం: సీఎస్ సీ ఈ – గవర్నెన్స్ సర్వీస్ ఇండియా లిమిటెడ్ లో ఆధార్ సూపర్ వైజర్/ఆపరేటర్ పోస్టులు
- గువాహటి – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ తదితర పోస్టులు
- శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు
- నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లో అసిస్టెంట్ లా ఆఫీసర్ పోస్టులు

"జ్ఞానం వలన టొమాటో ఒక పండని తెలిసినా వివేకం దానిని ఫ్రూట్ సలాడ్ లో కలపకూడదని చెబుతుంది - "బ్రియాన్ ఒ'డ్రిస్కాల్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ప్రవేశాలు:

- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ – నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్ మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజీలో బీఎస్సీ(హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్)కోర్సుల్లో ప్రవేశాలు
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ- కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్(CUET-PG 2026)లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్ ప్రవేశాలు

ఇండియన్ ఆర్మీలో షార్ట్ సర్వీస్ కమిషన్(టెక్) కోర్సులో ప్రవేశాలు

ఆరోగ్యమిత్ర: బ్లడ్ క్యాన్సర్ ను జయించడం ఎలా?



బ్లడ్ క్యాన్సర్ నయం కాదనే అనుమానంతో డాక్టర్ల వద్దకు చాలా మంది రావడం లేదని హిమోటో ఆంకాలజిస్ట్ డా. గణేష్ జైషెత్వార్ అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో బ్లడ్ క్యాన్సర్ ను జయించడం ఎలా? అనే అంశంపై డాక్టర్ గణేష్ అవగాహన కల్పిస్తూ చిన్న పిల్లల్లో వచ్చే లింఫోబ్లాస్టిక్ లుకేమియా, అలాగే అక్యూట్ మైలాయిడ్ లుకేమియా బ్లడ్ క్యాన్సర్లు తొంబైఅయిదు శాతం నయమయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా లుకేమియా, లింఫోమా, మైలోమా వంటి మూడు రకాల బ్లడ్ క్యాన్సర్లుంటాయని, అందులో కూడా చాలా రకాలున్నాయని, నిజానికి బ్లడ్ క్యాన్సర్ అనేది జబ్బు కాదని అన్నారు. సిబిసి అనే సాధారణ టెస్ట్ ద్వారా బ్లడ్ క్యాన్సర్ కు కారణాలను కనుక్కొని దానికి తగినట్టుగ రోగాన్ని నిరోధించవచ్చని అన్నారు. బ్లడ్ క్యాన్సర్ లక్షణాలను, సంకేతాలను, నివారణా మార్గాలను సమగ్రంగా వివరించారు. అలాగే శ్రోతలు అడిగిన అనేక సందేహాలను డా. గణేష్ నివృత్తి చేశారు.


## చరిత్రలో ఈ రోజు జనవరి 10

- టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటా ప్రపంచంలోని చౌకైన కారు ధర ( రూ .1 లక్ష ) 'నానో' ను ఆవిష్కరించారు.– 2008
- నార్హర్ విష్ణు గాడ్గిల్ జయంతి (స్వాతంత్ర సమరయోధుడు) – 1896
- ఫస్ట్ క్లాస్ క్రికెట్ మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు చేసిన తొలి భారతీయుడిగా రవిశాస్త్రి రికార్డు సృష్టించాడు – 1985
- ప్రసిద్ధ తెలుగు కవి పింగళి లక్ష్మీకాంతం జననం – 1894
- భారత దేశ సినీ నేపథ్య గాయకుడు, సంగీత విద్వాంసుడు యేసుదాస్ పుట్టినరోజు – 1940
- లండను లో భూగర్భరైల్వే ప్రారంభం – 1863
- భారతీయ చిత్ర నిర్మాత అల్లు అరవింద్ పుట్టినరోజు – 1949
- హిందీ సినీ నటుడు హృతిక్ రోషన్ పుట్టినరోజు - 1974

"స్పర్ధలున్న చోట జ్ఞానానికి విలువుండదు - "లెయోనార్డె డా విన్సి

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## మనోమిత్ర: మనసును గెలిచే మంత్రం – సానుకూల సంభాషణా నైపుణ్యం




శ్రద్ధగా వినడం, ప్రశంసించడం, భావ వ్యక్తీకరణ అనేవి సానుకూల సంభాషణా నైపుణ్యాలకు చక్కటి ఉదాహరణలని సైకాలజిస్ట్ డా. చిన్మయి తమ్మారెడ్డి అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో "మనసును గెలిచే మంత్రం – సానుకూల సంభాషణా నైపుణ్యం" అనే అంశంపై సైకాలజిస్ట్ చిన్మయి మాట్లాడుతూ ఇతరులతో సంబంధాలు బలపడాలంటే ముందుగా మనపట్ల మనకు మంచి భావం ఏర్పడాలని అన్నారు. ముఖ్యంగా సానుకూల దృక్పధాన్ని కలిగివుంటే మన సంభాషణా నైపుణ్యాలు బాగుంటాయని అన్నారు. సరైన నిద్ర, సమయానుకూలంగా పోషకాహారం భుజించడం, ప్రతీ రోజు వ్యాయామాన్ని చేయడం అలవాట్లుగా మలచుకోవాలని పేర్కొన్నారు. మన రోజువారి జీవితాన్ని డైరీ రూపంలో నిక్షిప్తం చేయాలని, దురలవాట్లను నియంత్రించుకోవాలని, సమాజంలోని వివిధ వ్యక్తులతో కలసిమెలసి ఉండాలని, ఆరోగ్యకరమైన హద్దులను పెట్టుకోవాలని అన్నారు. ప్రతీ మనిషి తమలో ఉన్న చిన్న చిన్న ఆనందాలలో సేద తీరుతూ ఉండాలని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు జనవరి 11

- న్యూజీలాండుకు చెందిన పర్వతారోహకుడు మరియు అన్వేషకుడు ఎడ్మండ్ హిల్లరీ మరణం – 2008
- APSRTC స్థాపన దినం – 1958
- భారత దేశ రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి మరణం – 1966
- భారత క్రికెట్ క్రీడాకారుడు రాహుల్ ద్రవిడ్ పుట్టినరోజు – 1973
- అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త, పాజిట్రాన్ కనుగొన్న శాస్త్రవేత్త కార్ల్ డేవిడ్ అండర్సన్ మరణం – 1991

## రైతుమిత్ర: యాసంగి పంటలలో కలుపు యాజమాన్యం – పద్ధతులు



పంట పొలాల్లో పురుగులు, చీడపీడల కన్నా కలుపు ఎక్కువ నష్టాన్ని కలిగిస్తుందని వ్యవసాయ నిపుణులు డా. జె. ఎస్. సుధారాణి తెలియజేశారు. ఈ వారం టి-సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో యాసంగి పంటలలో కలుపు యాజమాన్యం అనే అంశంపై మాట్లాడుతూ వివిధ పంటల్లో కలుపు వలన కలిగే నష్టాలు, చలికాలంలో నారుమడి గురించి తెలిపారు. అలాగే వరి, మొక్కజొన్న, వేరుశనగ, ఇతర పంటలలో వచ్చే కలుపు గురించి తెలుపుతూ, వాటి నివారణ చర్యలు, సస్యరక్షణ యాజమాన్యం పద్ధతులు, జాగ్రత్తలపై వివరించారు. పంటకు అనువైన కలుపు మందును ఒక ఎకరానికి ఎంత మోతాదులో వాడాలో తెలిపారు. బయోలాజికల్ మెథడ్, డ్రోన్ స్ప్రే, మల్చింగ్ పద్ధతి గురించి రైతులకు సలహాలు, సూచనలు అందించారు.

"స్పర్ధలున్న చోట జ్ఞానానికి విలువుండదు - "లెయోనార్డె డా విన్సి

All Rights Re-
Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

జనవరి 12th Rythumithra

04:00PM – 05:00PM

జనవరి 14th Saagu Chattalu

04:00PM – 05:00PM

జనవరి 15th MANO MITHRA

04:00PM – 05:00PM

జనవరి 16th Aarogya Mithra

04:00PM – 05:00PM

జనవరి 17th Vyavasayam

04:00PM – 05:00PM

జనవరి 18th Spoorthy

11:00AM – 12:00PM





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జనవరి 13th HORTICULTURE<br>04:00PM – 05:00PM<br>జనవరి 12 నుంచి జనవరి 18 వరకు<br>VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br>జనవరి 12 నుంచి జనవరి 18 వరకు<br>OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM<br>జనవరి 12 నుంచి జనవరి 18 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM<br>03:00PM – 04:00PM<br>జనవరి 12 నుంచి జనవరి 18 వరకు<br>CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM | జనవరి 12 నుంచి జనవరి 18 వరకు SSC CONSTABLE GD<br>05:00AM – 05:30AM 05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>జనవరి 12 నుంచి జనవరి 18 వరకు<br>TG EAPCET 2026 07:00AM – 08:00AM<br>08:00AM – 09:00AM<br>జనవరి 12 నుంచి జనవరి 18 వరకు SIET<br>09:30AM - 10:00AM 10:00AM - 10:30AM<br>12:00PM - 12:30PM 01:30PM - 02:00PM<br>02:00PM - 02:30PM<br>03:00PM - 03:30PM<br>03:45PM - 04:15PM<br>జనవరి 18th AAROGYAMITHRA<br>11:00AM - 12:00PM<br>జనవరి 18th MANOMITHRA<br>12:00PM – 01:00PM |

T-SAT టైమ్స్

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జనవరి 12 నుంచి జనవరి 18 వరకు | జనవరి 18th MANOMITHRA 12:00PM – 01:00PM |
| DR. BRAOU, 02:00PM – 03:00PM | జనవరి 12 నుంచి జనవరి 18 వరకు |
| జనవరి 12 నుంచి జనవరి 18 వరకు | DR. BROAU |
| SSC CONSTABLE GD | 12:30PM – 01:30PM |
| 05:00PM – 05:30PM | జనవరి 12 నుంచి జనవరి 18 వరకు |
| 05:30PM – 06:00PM | CURRENT AFFAIRS 03:10PM – 03:35PM |
| 06:00PM – 06:30PM | జనవరి 12 నుంచి జనవరి 18 వరకు |
| 06:30PM – 07:00PM | GS FOR ALL COMPETITIVE EXAMS |
| జనవరి 12 నుంచి జనవరి 18 వరకు | 05:00PM - 05:30PM 05:30PM - 06:00PM |
| TG EAPCET 2026 | 09:00PM - 09:30PM |
| 07:00PM – 08:00PM | 09:30PM - 10:00PM |
| 08:00PM – 09:00PM | జనవరి 12 నుంచి జనవరి 18 వరకు |
| | OSMANIA UNIVERSITY |
| | 10:00PM – 11:30PM |
| | జనవరి 12th |
| | Spoorthy |
| | 07:00PM – 08:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation;
B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
You Tube Subscribe LIKE US ON facebook Follow us on X
https://www.youtube.com/tsatnetwork https://www.facebook.com/tsatnetwork https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store

Sri BODANAPALLY VENUGOPAL REDDY, CEO, T-SAT Network, Department of IT E&C, Government of Telangana State